క్లుప్తంగా

కార్మికుల ఐక్యతను సాధించాలి



కరీమాబాద్: కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యతను సాధించాల్సిన అవసరం ఉందని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి సూచించారు. ఉర్సుగుట్ట ఆర్ఎస్ భవన్‌లో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశానికి సాగర్ అధ్యక్షత వహించగా మాధవి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో అసంఘటిత రంగ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొంటున్నారని వాపోయారు. ఈ క్రమంలోనే బీజేపీ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, యాదగిరి, రాధిక, షాజియా, ప్రభాకర్, ఓదెలు, దివ్య, కిరణ్, మహబూబ్, సదానందం, రమేష్, రవీందర్ పాల్గొన్నారు.

బస్తీ పిల్లలకు సమ్మర్ క్యాంపు



హన్మకొండ అర్బన్: నిరుపేద పిల్లల్లో సృజనాత్మక పెంపొందించేందుకు విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని అంబేద్కర్ బస్తీలోని పిల్లలకు గురువారం సమ్మర్ క్యాంపు ప్రారంభించినట్లు వరంగల్ ఆర్ట్ సొసైటీ సభ్యులు, డ్రాయింగ్ మాస్టర్ సుధాకర్, క్రాఫ్ట్ మాస్టర్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ పిల్లలలో సృజనాత్మకతను పెంపొందించేదుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. అనంతరం పిల్లలకు డ్రాయింగ్, క్రాఫ్ట్ పరికరాలను అందించారు. కార్యక్రమంలో ప్రేరణ ఫౌండేషన్ సభ్యులు, వరంగల్ ఆర్ట్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

దామెర : ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని అంబుడ్స్‌మెన్ నాగరాజు సూచించారు. మండలంలోని ఒగ్లాపూర్, ఊరుగొండలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు అధిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు. పనులు జరుగుతున్న స్థలంలో కనీస వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఏపీఓ శారద, టీఏలు సురేందర్, ప్రిసిల్లా, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు ఉన్నారు.

అశ్రిత్‌కు టీఎన్జీవోస్ అభినందన



హన్మకొండ అర్బన్: సివిల్స్ ర్యాంకర్ శ్రీసాయి అశ్రిత్‌ను టీఎన్జీవోస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్మోహన్‌రావు అధ్యక్షతన టీఎన్జీవోస్ నాయకులు గురువారం అభినందించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజద్ అలీ, ప్రవీణ్‌కుమార్, సంపత్‌కుమార్, సంజీవరెడ్డి, గెజిటెడ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హసన్, సురేష్‌కుమార్, మాధవరెడ్డి, రాజేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



శాయంపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. శాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల సందర్భంగా అధ్యాపకులు ఫ్లెక్సీలు పట్టుకుని గురువారం ప్రచార ర్యాలీ నిర్వహించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి జూనియర్ కళాశాలలో అందిస్తున్న మౌలిక వసతుల గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

శాయంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు టేబుల్ టెన్నిస్ జిల్లాస్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతామహాలక్ష్మి, పీఈటీ కరిత తెలిపారు. టేబుల్ టెన్నిస్ జిల్లా స్థాయి క్రీడలో బి.శరణ్య, పి.శ్వేత, పి.సుస్మిత రాణించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికై నట్లు వివరించారు. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి, ఎంపీడీఓ అమంచ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నెక్కొండ: సూరిపెల్లిలో పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : పల్లె దవాఖానా ఏర్పాటుతో గ్రామంలోని పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని సూరిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు 12రకాల సేవలు 24గంటల వైద్యం అందుతుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 49పల్లె దవాఖానాలను అందుబాటులోకి తీసుకవచ్చామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్, సర్పంచ్‌లు సింగారపు గీతా, లావుడ్యా హరికిషన్, ఎంపీటీసీ మాదాటి శారద, నాయకులు గాదె భద్రయ్య, సింగారపు భాస్కర్ రాజు, కొమ్మాలు, వైద్యసిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

చెన్నారావుపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బంది పెట్టకూడదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట, మగ్దుంపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ప్రైవేట్ వాహనాల ద్వారా ధాన్యం తరలించుకోవచ్చని సూచించారు. కాంటాలు అయిన రైతులకు నిర్వాహకులు డబ్బులు చెల్లిస్తారన్నారు. కాంటాలు ఆలస్యం చేయకుండా నిర్వహించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పంట రుణాలు మాఫీ చేయాలి



సీఎంకు పోస్టుకార్డులు పంపిస్తున్న రైతులు

నల్లబెల్లి : ఎన్నికల హామీలో భాగంగా సీఎం కేసీఆర్ వెంటనే రైతుల పంట రుణాలను మాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు కడియాల వీరాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రుద్రగూడెంలో రైతులు గురువారం పోస్టుకార్డు పంపిన అనంతరం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేయకపోవడంతో బ్యాంకర్లు రైతులకు పంటరుణాలు ఇవ్వడంలేదన్నారు. దీంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేసి రైతుల ఆత్మహత్యలను ఆపాలని కోరారు. లేనిచో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కడియాల మనోహర్, గాదె మోహన్ రెడ్డి, ఎరుకల లింగారెడ్డి, వక్కల శివ, చెవుల కళ్యాణ్, ఈర్ల రామూర్తి, బయ్య రమేష్, గాదె మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

దుగ్గొండి : పచ్చిరొట్ట ఎరువుల కోసం సబ్సిడీపై జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిలువేరు దయాకర్ గురువారం ప్రకటనలో తెలిపారు. 30కిలోల జీలుగ విత్తనాలకు రూ.842 ఉండగా కేజీకి రూ.52.16 సబ్సిడీ పోను రూ.28.09 పైసలు చెల్లించి రైతులు తీసుకోవాలన్నారు. అవసరం ఉన్న రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో పర్మిట్ తీసుకొని మండల కేంద్రంలోని ఆగ్రోస్ సేవా కేంద్రంలో విత్తనాలు పొందాలని ఆయన పేర్కొన్నారు.

చికిత్స పొందుతున్న కూలీ మృతి



సోమిరెడ్డి (ఫైల్)

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కోరెం సోమిరెడ్డి(43) వ్యవసాయ కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆరు నెలల నుంచి మద్యానికి బానిసయ్యాడు. కాగా ఈనెల 22న భార్య స్వప్న సోమిరెడ్డిని మందలించడంతో మద్యం మత్తులో ఉన్న అతను పురుగుల మందు తాగాడు. గమనించిన గ్రామస్తులు, కుటుంబ సభ్యులకు తెలపడంతో ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. మృతుడి తండ్రి కోరెం వెంకట్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బండారి రాజు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె..

హసన్‌పర్తి : హసన్‌పర్తి మండలం చింతగట్టులో విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. చింతగట్టుకు చెందిన ముప్పిడి రజితకు చెందిన గేదె.. కెనాల్ సమీపంలో గురువారం మేతకు వెళ్లింది. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై గేదె అక్కడిక్కడే మృతి చెందింది. కాగా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన గేదె మృతి చెందిందని తెలిపారు. ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని స్థానికులు కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్సంపేట: నివాళులర్పిస్తున్న దొంతి మాధవరెడ్డి



దుగ్గొండి: పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : పట్టణంలోని 19వ వార్డుకు చెందిన మహదేవుని జగదీష్, కిరణ్‌ల తండ్రి మహదేవుని భద్రయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా గురువారం దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని భద్రయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెండెం రామానంద్, పాలాయి శ్రీనివాస్, కర్నాటి పార్వతమ్మ, బత్తిని రాజేందర్, వేముల సాంబయ్యగౌడ్, పురుషోత్తం, సురేష్, దండెం రతన్‌కుమార్, జన్ను మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్ది పరామర్శ..

దుగ్గొండి : మంచిర్యాల ఈఎస్ఐ ఆస్పత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తున్న కరుడుపెల్లి విజయ్‌కుమార్ గురువారం ప్రమాదవశాత్తు మండలంలోని లక్ష్మీపురం చెరువులో పడి చనిపోయాడు. కాగా విజయ్‌కుమార్ మృతదేహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతుడి భార్య పవిత్ర, కుమార్తెలు వింధ్యశ్రీ, హిమజలను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, సర్పంచ్ పాండవుల సురేందర్, ఎంపీటీసీ మామునూరి సుమన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హసన్‌పర్తి: ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై వీధిన పడిన సీతంపేటకు చెందిన నేదునూరి సాంబయ్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు, నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి డబుల్‌బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సాంబయ్యకు రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. అలాగే, అనారోగ్యంతో మృతి చెందిన సీతంపేటకు చెందిన బొౌతు లక్ష్మి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి రూ.5వేలు సాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేనుకుంట్ల సునీత, సర్పంచ్ శరత్, ఎంపీటీసీ సభ్యురాలు బండారి రజిత, ఉపసర్పంచ్ భగవాన్‌రెడ్డి ఉన్నారు. ఇటీవల మృతి చెందిన హసన్‌పర్తికి వల్లాల రాజమ్మ, వల్లాల బక్కయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రమేష్ ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుడు కందుకూరి సాయిచంద్‌ను పరామర్శించారు.

అనాథ వృద్ధులకు అండగా ఉంటా..



బియ్యం అందజేస్తున్న రవీందర్

మామునూరు: అనాథ వృద్ధులకు అండగా ఉంటానని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ అన్నారు. ఈమేరకు ఖిలా వరంగల్ మండలం నక్కలపెల్లి గ్రామ శివారులోని వాసవి చారిటబుల్ ట్రస్టు, ఎలగందుల అమృత స్మారక వృద్ధాశ్రమాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా 2బస్తాల బియ్యం, పండ్లను ఆశ్రమ నిర్వాహకులు ఎలగందుల లక్ష్మీనారాయణకు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రతినిధులు వడ్నాల నరేందర్, గోరంట్ల రాజు, బాలరాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కాజీపేట రూరల్: విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు సూచించారు. కాజీపేట సెయింట్ గాబ్రియల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ క్రీడలపై ఏర్పాటు చేసిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా అరుణ్‌ప్రకాష్ మాట్లాడుతూ ఏప్రిల్ 25నుంచి మే 25వ తేదీ వరకు ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, షటిల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, వెస్టర్న్ డ్యాన్స్, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఎంసెట్‌లో ఆర్‌డీఎఫ్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

పర్వతగిరి : ఎంసెట్–2023 పరీక్ష ఫలితాల్లో మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ వనిత అచ్యుతపాయి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఇంజనీరింగ్(ఎంపీసీ) విభాగంలో జంగ రచన 17,269 ర్యాంకు, బి.శిరీష 26,592ర్యాంకు సాధించారు. అలాగే అగ్రికల్చర్(బీపీసీ) విభాగంలో బి.స్వాతి 14,225 ర్యాంకు, వి.ఉజ్వల 16,295 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.జనార్దన్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, పి.యాకాంబ్రం, పి.రమేష్, శ్రీలత, రామమూర్తి, భిక్షపతి, టి.సత్యనారాయణ, మైపాల్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, మౌనిక విద్యార్థులను అభినందించారు.



చెన్నారావుపేట: రితీష్‌రెడ్డి

ఎంసెట్‌లో రితీష్‌రెడ్డికి 1,366 ర్యాంక్

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయం విద్యార్థి అండెం రితీష్‌రెడ్డి ఎంసెట్ ఫలితాల్లో 1,366 ర్యాంక్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పాఠశాలలో గురువారం రితీష్‌రెడ్డిని విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతలకు సన్మానం



శ్రమశక్తి అవార్డు అందుకుంటున్న భారతి

నర్సంపేట : కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడిన కార్మిక సంఘం నాయకులను గుర్తిస్తూ మేడే పురస్కార అవార్డులు అందజేశారు. మేడే శ్రమశక్తి అవార్డులను అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలడుగుల రమేష్‌లకు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంఘటిత, అసంఘటిత కార్మికులకు అనేక హక్కులను కల్పిస్తూ ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం నిలబడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇచ్చి గౌరవించడం మనందరి ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఇన్‌చార్జ్ నాయిని రవి, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు రామాతార, 108యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల రవి, వరంగల్ తూర్పు నియోజకవర్గ నాయకుడు భోగి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

రాయపర్తి : జూన్ 1న మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే రెడ్డి ఆత్మీయ సభను విజయవంతం చేయాలని రెడ్డి సంఘం జేఏసీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, బిల్లా సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మైలారంలో రెడ్ల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. రెడ్డి కార్పొరేషన్ సాధనకై నిర్వహించే ఈ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలారం రెడ్డి సంఘం అధ్యక్షుడు పైడిపెల్లి భీమారెడ్డి, సర్పంచ్ లేతాకుల సుమతియాదవరెడ్డి, మండల కోఆర్డినేటర్ గోవర్ధన్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, పర్పాటి రవీందర్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి, కిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన



కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎస్సై

పర్వతగిరి : మండలంలోని అనంతారం, నారాయణపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసీల్దార్ కోమి, ఎస్సై దేవేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వడ్లు ఎగుమతి, దిగుబడి, తరుగు విషయంలో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

అర్హులైన మైనార్టీలకు రుణాలు అందించాలి

పర్వతగిరి : అర్హులైన మైనార్టీలకు రుణాలు ఇవ్వకుండా అధికార పార్టీ వారికే కేటాయిస్తున్నారని మైనార్టీ మండల నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ మండలంలోని తురుకల సోమవారం గ్రామంలో 20మంది దరఖాస్తు చేసుకోగా 18మంది అర్హులుగా అధికారులు నిర్ణయించారన్నారు. అర్హత లేని వారికి రుణాలు కేటాయించకుండా పేద, భూమి లేని వారికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్దార్‌పాషా, షఫీ, ఇమ్రాన్, యాకుబ్‌పాషా, మైమూద్, అన్వర్, జరినా, షాహిన్, అబ్దుల్‌పాషా, మహమూద్, భాష, అబ్బాస్ పాల్గొన్నారు.

బ్యూటీషియన్ ఉచిత శిక్షణ తరగతుల ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

ఐనవోలు: బ్యూటీషియన్ ఉచిత శిక్షణ తరగతులను అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ సహకారంతో బ్యూటీషియన్ కోర్సును గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ మహిళలు, యువతులు స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణతో ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్, బ్యూటీషియన్‌తో పాటు పలు స్వయం ఉపాధి రంగాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. డీఆర్‌డీఏ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు, యువత ఉచిత బ్యూటీషియన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవ పూజలు



ఖానాపురం: హోమం నిర్వహిస్తున్న పూజారులు



సంగెం: ఎల్గూర్‌రంగంపేట శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో భక్తులు

ఖానాపురం : మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో పుష్కర బ్రహ్మోత్సవాలను చేపట్టారు. ఈనెల 22న ప్రారంభమైన పూజలు నేటి(గురువారం)తో ముగిశాయి. చివరి రోజులో భాగంగా ఆలయ ప్రాంగణంలో పూజారుల వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. యాగశాల ప్రవేశం, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, చక్రతీర్థం, పుష్పయాగం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో గోనుగుంట్ల పెద్దారావు దంపతులు, సుబ్బారావు, వేజెళ్ల కిషన్‌రావు, వల్లభనేని కిరణ్, తక్కళ్లపల్లి రమేష్, మాజీ జెడ్పీటీసీ ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, శాఖమూరి చిరంజీవిహరిబాబు, వెంకటప్రసాదరావు, వీరమనేని సాగర్‌రావు, శాఖమూరి ముఖేష్‌లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట చెరువు కట్టపై శివాలయ పునర్నిర్మాణ యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం వైభవంగా ముగిసింది. గురువారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శివలింగ, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నవగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ, వలంటీర్లు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సంగెం: శివాలయంలో ప్రతిష్ఠించిన శివలింగం

విరాళం అందజేత

సంగెం మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో గల శివాలయం పునర్నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ పరకాల ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి గురువారం రూ.లక్ష విరాళం అందజేశారు. అనంతరం ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ బానోత్ పద్మశ్రీనివాస్, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, బీరం రజనీకర్‌రెడ్డి, కమలాపురం రమేష్, మహిపాల్‌రెడ్డి, సంగెం మండల నాయకులు పాల్గొన్నారు.



సంగెం: విరాళం అందజేస్తున్న వెంకట్రామ్‌రెడ్డి

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పోతురాజు సహిత పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం వైభవంగా సాగింది. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కన్వీనర్ కందిక కృష్ణారెడ్డి, నాయకులు, ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



హసన్‌పర్తి: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కేతపాక సునీత, జెడ్పీటీసీ సభ్యురాలు రేనుకుంట్ల సునీత, ఎంపీడీఓ రామకృష్ణ, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు బండి రజనీకుమార్, పీఏసీఎస్ చైర్మన్ మేర్గు రాజేష్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.